నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గురువారం
10 అక్టోబరు 2024
పేజీలు 8

ప్రకాశం
బాపట్ల

మంచి మనిషి, సహృదయులు,
పేద ప్రజల ఆశాజ్యోతి, మా పెద్దాయన
శ్రీ దామచర్ల వెంకట కృష్ణారావు గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు

మేడికొండ మోహనరావు
తెలుగుదేశం పార్టీ నాయకులు

'డార్క్ డీల్స్' సినిమా షూట్

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: బుధవారం వెలిగండ్ల పంచాయతీలో శ్రీ కాశి నాయన గుడి దగ్గర 'సమీరా ఫలిమ్స్' వారు డార్క్ డీల్స్ అనే పేరుతో నూతన సినిమా ప్రారంభం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమాన్ రాజు, సినిమా డైరెక్టర్ కిరణ్బాయి, హిమామ్, కెమెరా మెన్ సూర్య, చిత్ర బృందం పాల్గొన్నారు.

వ్యవసాయంలో మెళకువలు పాటించాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పలపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ కేవి రమణ పాల్గొని మాట్లాడుతూ సజ్జ పంటలపై వచ్చు తెగుళ్లను, నిమ్మ, బత్తాయి మొక్కలు నాటే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ అంజలి, ఎంఐఏఓ సత్యప్రసాద్, విలేజ్ హార్టిక ల్చర్ దేవిరెడ్డి శారద, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి శేషయ్య, దిరిశనం వెంకటేశ్వర రెడ్డి, పెను మాల బాల చెన్నయ్య, కంచం గురుస్వామి, రైతులు పాల్గొన్నారు.

మదర్సాలో ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ దుప్పట్లు పంపిణీ

రాచర్ల, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని బుధవారం రాచర్ల మండల కేంద్రంలోని మదర్సాలో ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు నంద్యాల ఖాసింవలి విద్యార్థులకు దుప్పట్లు, పండ్లు, తినుబండారాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుతూ దైవ ప్రార్థన చేశారు. అనంతరం మదరసాలోని విద్యార్థులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఖాదర్ వలి, ఖాదర్ బాషా, దూదేకుల దస్తగిరి, మదర్సా సభ్యులు మౌలానా పాల్గొన్నారు.

రేపల్లె ఆర్డిఓగా రామలక్ష్మి

రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె రెవిన్యూ డివిజనల్ కార్యాలయ నూతన ఆర్డీవో గాఎన్ రామలక్ష్మి బుధవారం ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆర్డిఓ గా పనిచేసిన హేలా షారోన్ సాధారణ బదిలీలలో భాగంగా కృష్ణాజిల్లా ఉయ్యూరు ఆర్డిఓ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో ఆర్డీవో గా రామలక్ష్మి శ్రీకాకుళం జిల్లా పలాస రెవెన్యూ కార్యాలయం నుండిబదిలీపై రేపల్లె ఆర్డీవో కార్యాల యానికి వచ్చారు. రేపల్లెలో ఆర్డీవో కార్యాలయం ఏర్పడిన తర్వాత మూడవ అధికారిగా రామలక్ష్మి నియమితులై బాధ్యతలు స్వీకరించారు. నాలుగు సంవత్సరాల క్రితం రేపల్లె - వేమూరు అసెంబ్లీ నియోజవర్గాలను 9 మండలాల పరిధిలో రేపల్లె ప్రధాన కేంద్రంగా ఆర్డిఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. మొట్టమొదటి అధికారిగా పార్ధసారథి. ఆర్ డి ఓ గా రెండు సంవత్స రాలకు పైగా విధులు నిర్వహించారు. ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన రామలక్ష్మిని కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, పలువురు మండల తాసిల్దారులు, వీఆర్వోలు అభినందించారు.

సాంఘిక శాస్త్రంలో సిలబస్‌ను తగ్గించాలి: ఫోరం వినతి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: విజయవాడ లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం తరఫున సాంఘిక శాస్త్రంలో సిలబస్ తగ్గించాలని వినతి పత్రంను రాష్ట్ర ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాపరెడ్డి కి బుధవారం అందజేయడం జరిగిందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కునటి సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మారిన పదవ తరగతి సాంఘిక శాస్త్రం సిలబస్ లో పాఠ్యాంశాలు ఎక్కువగా ఉన్నాయని,10 ప్రతి సెక్షన్లకు ఒకే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బోధించడం,117 జీవో వల్ల ప్రాథమిక పాఠశాలలో ఉన్న 3,4,5 తరగతులను హైస్కూల్లో కలపడం వల్ల 3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఒక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బోధించడం పని భారమవుతుందని. మారిన నూతన సిలబస్ ప్రకారం,రోల్ తో సంబంధం లేకుండా ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలి అని అన్నారు. స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గుర్రం మురళీ మోహన్ మాట్లాడుతు విద్యార్థులు,ఉపాధ్యాయులుకు భారంగా ఉన్న సిలబస్ ను తగ్గించాలని,హిందీలో సిలబస్ తగ్గించిన విధంగా తగ్గించాలి అని, సీబీఎస్ఈ ప్యాట్రన్ లో ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించడం జరిగింది అని వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరు గుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కార్యదర్శి డి శ్రీని వాస్, శ్రీకాకుళం ఆర్థిక కార్యదర్శి అన్నాజీ,తదితరులు పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు

రేపల్లే, మేజర్‌న్యూస్: తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చునని రేపల్లె డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఆర్ విజయ్ బాబు అన్నారు.రేపల్లే మండలం అరవపల్లి గ్రామంలో బుధవారం నాడు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు రేపల్లె మండలం వ్యవసాయ శాఖ అధికారి విజయబాబు తెలిపారు ఈ సందర్భంగా విజయ్ బాబు మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం అనేది ప్రతి రైతుకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానవంతుడిగా తయారు చేయడమే ముఖ్య ఉద్దేశం అని అన్నారు వ్యవసాయ అనుబంధ శాఖల పనితీరుపై అవగాహన కల్పించడం తక్కువ పెట్టుబడితో అధిక దిగుబల సాధించవచ్చునని వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమమే పొలం పిలుస్తుంది అని వ్యవసాయ శాఖ అధికారి రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ పుప్పాల ప్రవీణ్ వెటర్నరీ అసిస్టెంట్ సత్య శ్రీ డిజిటల్ అసిస్టెంట్లు హారిక ఏ ఈ ఓ తేజస్విని వీఏవో షేక్ ఆదామ్ షఫీ బేబీ సరోజినీ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రావీణ్యం పెంచే వ్యవసాయ వృత్తి విద్య

AT
HARITHA PALLAVAM GARDEN
NANDIRAJUTHOTA

బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రావు నందిరాజు తోటలోని హరిత పల్లవం గార్డెన్స్‌లో వ్యవసాయ వృత్తి విద్య కోర్సులో భాగంగా ఇంటర్నిప్ చేస్తున్నటువంటి జడ్పీహెచ్ఎస్ యాజలి విద్యార్థినులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు మొక్కల గ్రాఫ్టింగ్, బయోసిస్టిసైడ్స్ తయారీ, నర్సరీ పాటింగ్ లాంటి ఎన్నో అంశాలు నేర్చుకున్నారు అని తెలియజేశారు.ఒకేషనల్ ట్రైనర్ సి అర్పిత, నర్సరీ యాజమాన్యం పి లక్ష్మీ విద్యార్థులకు తగు సూచనలు ఇచ్చారు. జిల్లా విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ బాపట్లలో మొత్తం 31 పాఠశాలల్లో, పాఠశాలకు ఒకటి రెండు చొప్పున 10 రకాల వృత్తి విద్యా కోర్సులు జరుగుతున్నాయని, వీటికి అనుబంధంగా మరొక ఐదు స్పోక్ పాఠశాలల్లో కూడా ఈ సంవత్సరం వృత్తివిద్య కోర్సులను ప్రవేశపెట్టామని కోర్సులలోని విద్యార్థులకు పదవ తరగతి మాదిరిగానే సర్టిఫికెట్ ఆధారిత పరీక్షలు జరుగుతాయని ఆ సర్టిఫికెట్ ద్వారా వివిధ రకాల ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలియజేశారు.

ఏడవ రోజుకు చేరిన ఆరాధనోత్సవాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు నందలి షిరిడి సాయిబాబా మందిరంలో 106 వ ఆరాధన నోత్సవా లలో భాగంగా ఏడవ రోజైన బుధవారం శ్రీషిర్డి సాయి బాబా వారికి భస్మాభిషేకం అభిషేకములు, సహస్ర నామార్చన నిర్వహించారు.బాబా వారి పూజలో పూజలో మద్దుల సోమశేఖర్-రోహిత,తూనుగుంట్ల హ్యాండ్లూమ్స్ వారు, కొర్నిపాటి చిదంబర రావు-భానుమతి, వడ్లమూడి శివనాగేశ్వర రావు- వెంకటేశ్వరమ్మ,చన్న రామాంజనేయులు-నాగ కృష్ణ, మాటూరు లక్ష్మణరావు- సీతారామలక్ష్మి,కోట తాండవ కృష్ణ-నళిని కుమారి,కోన శ్యాంప్రసాద్-స్వప్న దంపతులు పాల్గొన్నారు.స్వామివారికి అలంకారంను తూనుగుంట్ల సాయి వివేక్,సేనాపల్లి హరి వెంకట సాయి మనోజ్, ఆలపాటి సా యి శశాంక్ మరో నలుగురు చేయించారు. దేవ స్థానంలో అభిషేకాధి కార్యక్రమములను మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ వారి కుమారుడు భానుప్రకాష్ జరిపించారు. కార్యక్రమాలను దేవస్థాన అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, బూర్లె కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి మెంట సాంబశివరావు, కార్యదర్శి చన్నగిరి పాపారావు,గణేష్ మరియు మహిళ కమి టీ సభ్యులు కౌతరపు పద్మావతి తదితర సభ్యులు పర్యవేక్షిం చారు.

ఈ-పంట నమోదుపై పంటభూముల తనిఖీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల వ్యవసాయ సిబ్బంది నమోదు చేసిన ఈ-పంటకు సంభందించి పంట భూములను మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి తనిఖీ చేశారు. మంగళవారం మండలంలోని వెంగనగుంట, పెదగోగులపల్లె, సి.ఎస్.పురం గ్రామాల్లో ఈపంట నమోదు చేసిన రికార్డులపరంగా క్షేత్రస్థాయిలో పంటభూములను తహశీల్దార్ పరిశీలించారు.అనంతరం ఆయా గ్రామాల్లో ఈపంట నమోదు చేయించుకున్న రైతులతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు ప్రకృతి విపత్కర పరిస్థితుల్లో రైతులు వేసుకున్న పంటకు నష్టం చేకూరినపుడు ఈ-పంట నమోదు చేసిన రైతులకు పంట నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందని ప్రతిరైతు పంటలు వేసినప్పుడు వ్యవసాయ సిబ్బంది ద్వారా ఈపంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట వ్యవసాయ సహాయకులు రామశారద, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

శీను మృతి టీడీపీ పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: నిత్యం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తెలుగు దేశం పార్టీ అధికారం లోకి రావడానికి ఎంతో కృషి చేసిన ఇనగంటి శ్రీనివాస రావు మరణ వార్త జీర్ణించుకోలేనిది అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. అప్పికట్లలో వారి భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ జండా కప్పి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలిపి వారి కుటుంబానికి తెలుగు దేశం పార్టీ అని విధాల అండగా వుంటుంది అని తెలియచేశారు.

మినీ లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడి గాయాలు

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నందిరాజు నేషనల్ హైవే పై హెూలీ క్రాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముందర ఏపీ 07 సీఎం 6690 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని కె ఏ 07బి 6039 కర్ణాటక రిజిస్ట్రేషన్ నంబరు గల నంది పైప్స్ రవాణా చేస్తున్న లారీ ఢీకొంది. కర్లపాలెం మండలం నర్రవారి పాలెం కు చెందిన నక్కల గోపీచంద్ (18) బాపట్ల నుండి ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో మినీ లారీ ఢీ కొట్టింది కుడికాలు విరిగింది స్థానికులు 108 ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు ప్రధమ చికిత్స అందించి డాక్టర్ టి భరత్ మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు గవర్నమెంట్ హాస్పటల్ కు రిఫర్ చేశారు.

పిల్లల ఆటలతో 15 ఎకరాల గడ్డివాము దగ్ధం

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం తూర్పు పిన్నిబోయినవారి పాలెం నందు మద్దిబోయిన వెంకటేశ్వర్లు (నల్ల వెంకటేశ్వర్లు) చెందిన 15 ఎకరాల గడ్డివాము దగ్ధమైంది స్థానికులు అగ్నిమాపక కేంద్రం కార్యాలయానికి చరవాణి ద్వారా సమాచారం ఇవ్వగా హుటాహుటిగా ఫైర్ సిబ్బంది వేళ్లి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరరావు తదితర సిబ్బంది. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని సగానికి పైగా కాలిందని చిన్న పిల్లలు దసరా సెలవులకు ఆడుకుంటుండగా టపాసులు పేల్చే క్రమంలో గడ్డివాముకు నిప్పు ముట్టుకుందని బాధితుడు చిన్నపిల్లల పట్ల కనికరంతో ఎటువంటి ఫిర్యాదు నమోదు చేయవద్దని కోరినట్లు ఫైర్ ఆఫీసర్ తెలిపారు.



రామాయపట్నం అనుకూలం: ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ రిఫైనరీని వెనుకబడ్డ కందుకూరు ప్రాంతంలోని రామాయపట్నం పోర్టు వద్ద ఏర్పాటు చేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సీఎం నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. రిఫైనరీ ఏర్పాటుకు రామాయపట్నం ప్రాంతం అన్ని విధాలా అనుకూలంగా ఉంటుందని అందుకు సంబంధించిన భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రిఫైనరీ ఏర్పాటు అయితే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని కాబట్టి రిఫైనరీ విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి బీద మస్తాన్‌రావు పార్టీలో చేరుతున్న సందర్భంగా జిల్లా మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

బిపిసిఎల్ ఏర్పాటు శుభపరిణామం

కేంద్ర ప్రభుత్వ పెద్దలు, సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గంలో 65 వేల కోట్ల భారీ పెట్టుబడులతో బీపీసీఎల్ (భారత పెట్రోలియం కెమికల్స్ లిమిటెడ్) కర్మాగారం రామాయపట్నం పోర్టు వద్ద ఏర్పాటు చేయనున్న తరుణంలో, ఈ భారీ కర్మాగార సాకారానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వ బాధ్యులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి, బహుముఖ పారిశ్రామికీకరణ అభివృద్ధికి ఆద్యుడు నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇంతటి భారీ పరిశ్రమ నిర్మాణంతో నియోజకవర్గంతో పాటు, పక్క నియోజకవర్గాలకు కూడా దాదాపు 30 వేల పైచిలుకు ఉద్యోగాలు లభ్యమవుతాయని తెలిపారు. దీంతో కందుకూరు పారిశ్రామికీకరణలో ప్రథమ స్థానంలో ఉంటుందని, ఈ ప్రాజెక్టు త్వరలోనే సాకారం అవుతుందని ఎమ్మెల్యే ఇంటూరి తెలియజేశారు.



సీఎం సమక్షంలో ఎమ్మెల్యే ముత్తుముల జన్మదిన వేడుకలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఉండవల్లి సీఎం నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అశోక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సీఎం స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవి, కొల్లు రవీంద్ర, పొంగూరు నారాయణ, అనగాని సత్య ప్రసాద్, తెదేపా ముఖ్య నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

పారదర్శకంగా ప్రజలకు ఇసుక సరఫరా: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలకు ఉచిత ఇసుకను పారదర్శకంగా సరఫరా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని, అందులో భాగంగా జిల్లా ప్రజలకు ఇసుకను అందుబాటులో తీసుకొచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్లో జిల్లాలో ఇసుక లభ్యత, సరఫరాపై మద్యం పాలసీపై కలెక్టర్, ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణలతో కలసి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది జులై 8 నుండి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీను తీసుకురావడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో జులై 8 నుండి 62, 291 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచిత ఇసుక పాలసీ కింద ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లలో స్టాక్ పాయింట్స్ లేవని, అవసరమైన ఇసుకను నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాల్లోని ఇసుక స్టాక్ పాయింట్స్ నుంచి సరఫరా జరుగుతుందని తెలిపారు. గత నెల సెప్టెంబర్ 20 నుండి ఇసుక కావాల్సిన ప్రజలు https://sand.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో బుక్ చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 10, 287 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం 519 ఆర్డర్స్ బుక్ అయినట్లు కలెక్టర్ వివరించారు. ఇప్పటి వరకు 32 కేసులు బుక్ చేసి 8.78 లక్షల రూపాయలు పెనాల్టీ విధించడం జరిగిందని వివరించారు. ఇసుక కార్యకలాపాలకు సంబంధించి ఫిర్యాదులు చేసేందుకు వినియోగదారుల కోసం 6281799518 ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన మద్యం పాలసీలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 1వ తేదీ గజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గజిట్ నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలో 171 మద్యం దుకాణాలకు ఈ నెల 1వ నుండి ఆన్ లైన్, ఆఫ్‌లైన్ రూపంలో దరఖాస్తులను స్వీకరించుట జరుగుతున్నదని తెలిపారు. ఈ నెల 16 నుండి 2026 సెప్టెంబర్ 30 వరకు రెండేళ్ల కాల పరిమితితో లైసెన్సు ఇవ్వడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో 171 దుకాణాల్లో గీత కార్మికుల కోసం 17 దుకాణాలు కేటాయించవలసి వుందని, వాటికి ప్రత్యేకంగా మార్గదర్శకాలు రావల్సివుందని వివరించారు. ఇప్పటి వరకు 1685 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. జిల్లా ఎస్.పి ఎ.ఆర్. దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్‌లలో వున్న ఇసుక అందరికి అందుబాటులో వుంచాలన్న లక్ష్యంతో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారిపై ఇసుకను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా వుంచడం జరుగుతుందన్నారు.

రౌడీయిజం మానుకోండి: ఎస్పీ ఏఆర్ దామోదర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో రౌడీయిజం చేస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. ఒంగోలు సీతారామ పురానికి చెందిన దనిశెట్టి జానకి రామ్‌పై మున్సిపల్ ఆఫీసు దగ్గరలో పూజారి దేవ, ఆవుల అనీల్ చిన్నోడు ఏ.డేవిడ్ బిల్లా, శివ అను వారు దాడిచేసిన సంఘటనలోను 8న ఉంగరాల సాయికృష్ణ అను అతనిపై హరీష్, జాన్సన్, అగస్టీన్ అను వారు సాయికృష్ణ పై దాడిచేసిన సంఘటనలోను అందరిపై ఒంగోలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో హత్యాయత్నం, వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి వారిని జైలుకు పంపారు. జిల్లాలో రౌడీ కార్యకలాపాలకు, నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, రౌడీయిజముతో చేసిన చిన్న సంఘటనైనా తీవ్రముగా పరిగణించి వారిపై కఠిన చర్యలు తీసుకోవటం, రౌడీ షీట్లు ఓపెన్ చేయటం జరుగుతుందని, వారిపై నిరంతరంగా పోలీసు నిఘా ఉంటుందని హెచ్చరించారు. ఒంగోలు నగరంలో పాత మార్కెట్ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన సంఘటనపై గతంలోని మూత్రం పోసిన కేసులోని ముద్దాయిలకు, బెయిల్ పై బయటకు వచ్చిన వారిపై కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రౌడీయిజం మానుకొని, కుటుంబంతో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చీమకుర్తి గ్రానైట్‌కి సంబంధించి వచ్చిన ఫోన్ కాల్ ఆడియో విషయంలో విచారణ చేసి ఒంగోలుకు చెందిన కాండ్ర శ్రీకాంత్‌పై బైండోవర్ చేశారు.

ఇద్దరు నకిలీ పోలీసులు అరెస్టు: రూరల్ సిఐ

మద్దిపాడు, మేజర్‌న్యూస్ : ఇద్దరు నకిలీ పోలీసులను అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో ఒంగోలు రూరల్ సిఐ ఎన్.శ్రీకాంత్‌బాబు, మద్దిపాడు ఎస్ఐ ఎస్పై శివరామయ్య దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే... మద్దిపాడు మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామ సర్పంచ్ అయిన బెజవాడ శ్రీరామూర్తి రూ.7.5 లక్షల వరకు అవినీతి జరిగిందని, కొంతమంది పొలాలు అక్రమంగా ఆక్రమించి పాస్ పుస్తకాలు తయారు చేయించుకున్నాడని, ఆ గ్రామపంచాయతీలో సుమారు రెండు కోట్ల అవినీతి జరిగిందని ఇద్దరు సైబర్ నేరస్తులు సదరు శ్రీరామ్మూర్తికి ఫోను చేసి తాము డిజిపి ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నామని, అక్కడ విషయాలన్నీ మాకు తెలుసునని, పాత ఎస్పీ కూడా క్లోజ్ అని రూ.10 లక్షలు మాకు ఇస్తే నీ మీద ఎటువంటి కేసు లేకుండా చేస్తామని బెజవాడ శ్రీరామూర్తిని, ఆయన భార్యను బెదిరించి రూ.10 వేలు నగదు ఫోన్ పే ద్వారా పంపిచుకున్నారు. ఈ విషయంపై బెజవాడ శ్రీరామూర్తి జిల్లా ఎస్పీని కలిసి జరిగిన విషయాలపై ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు వేను వెంటనే కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా 8న సాయంత్రం మద్దిపాడు ఎస్పై శివరామయ్య కేసులో ముద్దాయిలైన, సైబర్ నేరగాళ్లయిన పెరుసోముల వీరనారాయణ, పెరుసాముల సత్యనారాయణ అనువార్లు కొష్టాలు సెంటర్‌లో వారి సిబ్బందితో చాకచక్యంతో పట్టుకొని అరెస్టు చేశారు. ఫిర్యాది వద్ద తీసుకున్న రూ 10 వేలు పెరుసోముల వీరనారాయణ నుంచి రికవరీ చేశారు. సైబర్ నేరగాళ్లయిన సత్యనారాయణ, వీరనారాయణలపై గతంలో అనేక కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నారని విచారంలో తెలిసింది. ముద్దాయిలను బుధవారం ఒంగోలు జేఎఫ్‌సిఎం స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు పంపారు.

అజయ్‌కుమార్‌ను సత్కరించిన ప్రకాశం జనసేన నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వేముల అజయ్ కుమార్ రాష్ట్ర టిడ్కో కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. నెల్లూరులో పార్టీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా బాలినేని ముఖ్య అనుచరులు, ప్రకాశం నేతలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించారు. జిల్లా జనసేన ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్ర యాదవ్, ఒంగోలు మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కాకి కృపారావు, పార్వతి పిఎసి అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రకాశం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథ్ ఠాగూర్, ఒంగోలు చెన్నకేశవ స్వామి డైరెక్టర్ కరెక్టు గొర్రెటి కిరణ్ కుమార్, పాషా కోటయ్య, కోవూరు నందకిషోర్, వేల్పుల శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొని ఘనంగా సత్కరించారు.



శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మ

విశేష పూజలు నిర్వహించిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ దేవీ నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఏడోరోజు బుధవారం నిత్యపూజలు, అలంకారాలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవిని, పార్వతిదేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మూలా నక్షత్రం సందర్భంగా చిన్నారులకు సరస్వతి పూజ నిర్వహించారు. చీమకుర్తి నటరాజ డ్యాన్స్ అకాడమికి చెందిన చిన్నారుల కూచిపూడి నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయిబాబా దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల, ఏ.అరుణ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ సరస్వతిదేవిగా వాసవి అమ్మవారు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 7వ రోజైన బుధవారం శ్రీవాసవి మాత అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి పూజలను మద్దుల తాండవ కృష్ణ అనురాధ,బూర్లె ఈశ్వర కుమార్-వల్లి రాధికారాణి,బొలిశెట్టి శ్రీనివాసరావు- నిర్మలాదేవి, తూనుగుంట్ల శివప్రసాద్, మద్దుల గణేష్ కుమార్-దుర్గా విజయలక్ష్మి,కోట మురళీకృష్ణ-నాగ జయలలిత,తూనుగుంట్ల రమేష్- నాగ సుధారాణి మరో 20 మంది దంపతులు పూజలు నిర్వహించారు.దేవస్థాన ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయి శర్మ భక్తులచే పూజలు జరిపించారు.అమ్మవారికి అలంకారాలను పెనుగొండ శ్రీనివాసరావు,మానేపల్లి సాయి గణేష్ కుమార్,చిన్నశేఖర్ బాబు, మానేపల్లి నాగభూషణరావు, ఎండూరు పుల్ల య్య, ఆత్మూరి మురళి సూర్య ప్రకాష్ రావు, (మురళి) మద్దుల వెంకటేశ్వరరావు లతో పాటు మరో 25 మంది అమ్మవారికి అలంకారాలు చేయించారు.కాలేపల్లి రమేష్ బాబు- రాజ్యలక్ష్మి,మద్దుల గిరిజన లక్ష్మీ తులసి, తూనుగుంట్ల శ్రీనివాసరావు-చంద్రావతి,కోట తాండవ కృష్ణ-యశోదా దేవి మరో 8 మంది దంపతులు ప్రసాద ద్రవ్యాలను అందించారు.లక్కీడిప్ ను ఊటుకూరు వెంకట ప్రవీణ్-శ్రావ్య (బెంగళూరు)స్పాన్సర్ చేశారు.ఉదయం 9 గంటలకు అమ్మవారి సమక్షంలో శ్రీసరస్వతి అమ్మ వారికి ముద్దుల రాధాకృష్ణమూర్తి ధర్మపత్ని రాఘవమ్మ,కుమారులు గణేష్ కుమార్-దుర్గా విజయలక్ష్మి లక్ష్మణ్ రావు-విజయ రాధిక వా సహకారంతో 5 నుం డి12 వయసు కలిగిన చిన్న పిల్లలచే సరస్వతీ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను తూనుగుం ట్ల నాగ సుధారాణి,మాటూరు స్వరూపారాణి,మాటూరు గృహలక్ష్మి,మద్దుల నళిని,ఆలపాటి ఉషారాణి,దర్శి శశికళ ల ఆధ్వర్యంలో పూజలు జరిపించారు.రాత్రి 7 గంటలకు దేవస్థాన మహిళా కమిటీ సభ్యులైన మానేపల్లి శశికళ, పాలకుర్తి నిర్మల, తూనుగుంట్ల హారిక,మానేపల్లి వెంకట హృదయ ధనలక్ష్మిల ల ఆధ్వర్యంలో 9 మంది ముత్తయిదువులకు,సువాసిని- నవదుర్గల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా,గౌరవ అధ్యక్షులు మానేపల్లి చిన బుచ్చయ్య,కార్యదర్శి ఆల పాటి ఉపేంద్ర,కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ మాజీ ఎంపీ మోపిదేవి



రేపల్లే మేజర్ న్యూస్: వైయస్సార్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యులు మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణారావు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు ఆయనకు చంద్రబాబు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్,గొట్టిపాటి రవి కుమార్,నారా యణ, కొల్లు రవీంద్ర, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ,పార్లమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, మోపిదేవి రాజీవ్, మోపిదేవి హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ధ్యేయం: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు సుఖసంతోషాలతో జీవించే లక్ష్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మన మంచి ప్రభుత్వం మన ప్రభుత్వంలో అనేక మంచి కార్యక్రమాలను చేపడుతున్నాం ప్రజలు ఆనందంగా జీవించాలన్నదే మన ప్రధాన ధ్యేయమని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయపడ్డారు. దర్శి పట్టణం అద్దంకి రోడ్‌లోని కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గపూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దర్శి టౌన్‌లోని శరన్నవరాత్రులా భాగంగా శ్రీ వాసవి అమ్మవారి గుడిలో పూజా కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ప్రశాంతమైన వాతావరణంలో జీవించే లక్ష్యంగా మన ప్రభుత్వ పాలన సాగుతుందని ఆమె వివరించారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నేత మనందరి స్ఫూర్తి ప్రదాత విద్యాశాఖ నారా లోకేష్ బాబు సారధ్యంలో మన కూటమి ప్రభుత్వం నాలుగు నెలల పాలనలో ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన విషయం మీ అందరికీ తెలుసు. మన కూటమి పాలనలో ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారు. దర్శి పట్టణంలో మౌలిక సదుపాయాలను కల్పించుకొని అభివృద్ధి దర్శిగా మార్చుకుందాం అని ఆమె వివరించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



సరస్వతి అమ్మవారిగా అంకమ్మ తల్లి

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుండ్లాపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ అఖిలాండ అంకమ్మతల్లి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు వైభవం గా జరుగుతున్నాయి. నవరాత్రులలో భాగంగా బుధ వారం ఏడవరోజున సరస్వతీ అమ్మవారి అవతారంలో అమ్మ వారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిరంతరంగా భజనలు, కోలాట ప్రదర్శనలు లాంటి సాంస్కృతిక కార్యక్రమాల తోపాటు ధూప, దీప నైవేద్యాలు భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు జి.అంజనాచారి తెలిపారు.

అభివృద్ధి ప్రజలకు తెలిసేలా సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులు ఏర్పాటు చేయండి: కలెక్టర్

బాపట్ల మేజర్ న్యూస్: పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు బాపట్ల జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పంచాయితీ వారోత్సవాల పై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని పండుగ వాతావరణంలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను విధిగా ఏర్పాటు చేయాలన్నారు. పంచాయితీలలో చేపట్టే పనులకు అధికారికంగా ఆమోదం లభించిందన్నారు. ఈ నేపథ్యంలో భూమి పూజ చేసే కార్యక్రమాల ఫోటోలను తప్పని సరిగా పోర్టల్ లో నిక్షిప్తం చేయాలన్నారు. గ్రౌండింగ్ చేసిన పనులన్నీ జియోట్యాగ్ చేయాలన్నారు.ఉపాధి హామీ పథకం నిధుల అనుసంధానంతో చేపట్టే పనులు గ్రామాలకు స్థిరాస్తిగా నిలిచిపోతాయని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.పంచాయతీశాఖ ద్వారా రూ.76.66 కోట్ల నిధులతో 670 పనులు చేస్తున్నారన్నారు. ఆ పనులకు అధికారికంగా అనుమతులు లభిం చడంతో ఆన్ లైన్ లో నిక్షిప్తం చేశామన్నారు. పంచాయ తీలోని సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద మరో 564 పనులు మంజూరు కాగా రూ.11.91 కోట్ల నిధులతో పనులు చేపడుతున్నామన్నారు. తాజాగా మరో 130 పనులకు అధికారికంగా ఆమోదం తెలిపినట్లు వివరిం చారు. చేపడుతున్న అభివృద్ధి పనులపై నిరంతర పర్యవే క్షణ ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు.వీక్షణ సమావేశంలో డిపిఓ ప్రభాకర్, డ్వామా పిడి విజయలక్ష్మి, పి ఆర్ ఎస్ఈ హరే రామకృష్ణ, డి ఎల్ డి వో సువార్త, మండలాల నుంచి ఎంపీడీవోలు పాల్గొన్నారు.

దర్శిని అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా ఉంచుతా: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నెంబర్ ఓన్‌గా తీర్చిదిద్దుతానని,అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణంలో పొదిలి రోడ్, గంగవరం రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ లైట్స్, 19వ వార్డ్ పుచ్చలమెట్టలో డివైడర్లపై ఏర్పాటు చేసిన విద్యుత్ లైట్లను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దర్శి పట్టణంలో అన్ని వస్తువులు సమకూర్చి సుందరంగా తీర్చిదిద్దుతా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం దర్శి పట్టణ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించి కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా నిరూపిస్తాము ఇప్పటికే మీరు చూశారు నాలుగు నెలల కూటమి ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఒక్కొక్కటి చేసుకుంటూ ముందుకు వెళుతున్నాము. పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, లైటింగ్ ఏర్పాటు చేసి పార్కులను సుందరంగా తీర్చిదిద్ది శాశ్వత తాగునీటి అవసరాలు తీర్చే లక్ష్యంతో ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నాము. అదే బాటలో జిల్లా మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, మాగుంట శ్రీనివాసరెడ్డి సహకారంతో దర్శి ప్రజల అవసరాలు తీర్చే డమే నాకు ముఖ్యమన్నారు. రాజకీయాలు, వర్గాలు, కులాలు, మతాలకతీతంగా అభివృద్ధి సమాధానంగా నేను ముందుకు వెళతాను. విమర్శలకు నేను దూరంగా ఉంటాను. అభివృద్ధి చేసి ప్రజల ఆశీస్సులు ఆశీర్వాదాలు పొందడమే నా అభిమతం అన్నారు. దర్శి పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లేందుకు నేను దృఢ సంకల్పంతో ఉన్నానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి స్పష్టం చేశారు.

ఇసుక కమిటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉచిత ఇసుక విధానంలో జిల్లాలో రెండు ఇసుక రేవుల నుంచి ఇసుక తొవ్వకానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారికంగా ఆమోదం తెలిపారు. ఉచిత ఇసుక విధానంపై జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది.కృష్ణా నది పరివాహక ప్రాంతాలైన కొల్లూరు మండలంలోని జువ్వలపాలెం, గాజుల్లంక గ్రామాలలో ఇసుక లభ్యత ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఒక్కొక్క రేవు వద్ద 74 వేల టన్నులకు పైగా ఇసుక లభ్యత ఉన్నట్లు తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్ 40 ఆధారంగా రేవుల నుంచి ఇసుక తొవ్వడానికి ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఏజెన్సీ ఎంపిక ప్రక్రియ టెండర్ దశలో ఉందన్నారు. గురువారం సాయంత్రం టెండర్ దరఖాస్తులు గడువు ముగుస్తుందని తెలిపారు. ఇసుక రేవుల వద్ద అక్రమ తొవ్వకాలు నియంత్రించాలని ఆదేశించారు. ఇసుక అక్రమ తొవ్వకాలు, రవాణా అరికట్టడానికి ఇద్దరు ఉప తహసిల్దారులు, ముగ్గురు ఆర్ఐలు, పోలీసులను కమిటీగా నియమించామన్నారు. నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. 9 చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ఉండాలన్నారు. ఇసుక కొనుగోలుపై రూపొందించిన ప్రత్యేక యాప్ పై సచివాలయాల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఉచిత ఇసుక విధానాలు ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, మైన్స్ ఏడి రాజేష్, అనుబంధ శాఖల అధికారులు, ఆర్ డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మ మృతి జిల్లాకు తీరని లోటు

దర్శి, మేజర్‌న్యూస్: మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట పార్వతమ్మ మృతి జిల్లాకు తీరని లోటు అని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. మాజీ పార్లమెంటు సభ్యులు మాగుంట పార్వతమ్మ దశదినకర్మ సందర్భంగా బుధవారం నెల్లూరులోని మాగుంట నివాసంలో మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు రియాజ్‌తో పాటు పార్వతమ్మ నివాళులర్పించారు.

మాగుంట పార్వతమ్మ దశ దిన కర్మలో ప్రముఖులు

నెల్లూరు నివాసంలో పార్వతమ్మ చిత్ర పటానికి శ్రద్ధాంజలి

ఘన నివాళులర్పించిన మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ పార్లమెంటు సభ్యులు కీ. శే మాగుంట పార్వతమ్మ దశ దిన కర్మలో ప్రముఖులు పాల్గొన్నారు. నెల్లూరులోని మాగుంట నివాసంలో మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, కనిగిరి ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, చీరాల శాసన

సభ్యులు ఎంఎం కొండయ్య, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్, వైపాలెం ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు, మాజీశాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, పోతుల రామారావు, టిడిపి నాయకులు మంత్రి శ్రీను, కండె శ్రీనివాసరావు, తాతా ప్రసాద్, కూటని నేతలు, మాగుంట అభిమానులు, కార్యకర్తలు పార్వతమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ప్రభుత్వ ప్రయోజనాలను రైతులకు అందేలా చూడాలి

'ఈ – పంట' నమోదును తప్పని సరిగా చేయించుకోవాలి

పేర్నమిట్టలో మిరప పొలాలను పరిశీలించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు రైతులకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వ్యవసాయ అధికారులకు చెప్పారు. బుధవారం ఆమె పేర్నమిట్టలో పర్యటించి స్థానిక మిరప పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ పంట నమోదు అయిన తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ ఈ పంట నమోదు చేసుకునేలా చూస్తున్నామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు చెప్పారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో మొత్తం రెండు లక్షలా రెండు వేల హెక్టార్లకుగాను లక్షా అరవై తొమ్మిది వేల హెక్టార్లలో సాగు అయినట్లు కలెక్టర్‌కు వివరించారు. సాగుచేస్తున్న రైతులలో 99 శాతం మంది ఈ-పంట నమోదు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. రైతుల ఈ- కె.వై.సి. వివరాలను ఈ నెల 10వ తేదీకి పూర్తి చేస్తామని చెప్పారు. రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులను రాయితీపై అందిస్తున్నట్లు ఆయన వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బహిరంగ మార్కెట్లో ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులతోనూ కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని ఆమె చెప్పారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు రైతులకు దక్కుతాయ న్నారు. కాగా, తమకు నీటి సమస్య ఉందని, కాలువల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరును రైతులు కోరగా, ఆ సానుకూలంగా స్పందించారు. అ నియోజక వర్గస్థాయి వ్యవసాయ పరీక్షా కేంద్రాన్ని కూడా ఆమె సందర్శించారు. ఎరువులు, విత్తనాల నాణ్యతనూ, తేమ శాతాన్ని పరీక్షించే విధానాన్ని గురించి సిబ్బంది ఈ సందర్భంగా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట వ్యవసాయశాఖ ఏ.డి రమేష్‌బాబు, తహ సీల్దార్ ఆదిలక్ష్మి, వ్యవసాయ అధికారి పావని, ఉద్యాన అధికారి ప్రత్యూష, ఇతర అధికారులు ఉన్నారు.

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

గుండ్లకమ్మ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను కలిసిన మణికేశ్వరం గ్రామ ప్రజలు

అద్దంకి మేజర్ న్యూస్: కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ జలాశయం ముంపు గ్రామాలలో ఒకటైన అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ వాసులు ఐటిడిపి నియోజక వర్గ అద్యక్షుడు షేక్ కరిముల్లా నేతృత్వంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)టి.వి సునీల్ కుమార్‌ను ఒంగోలులోని కార్యాలయంలో బుధవారం కలిశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలు మరియు ముస్లిం సామాజిక వర్గానికి చెందిన పలువురికి నివేశ స్థలాలకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతం చేసి, ముంపు గ్రామ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

త్వరలో ఉచిత బస్సు ప్రయాణం

ఆర్టీసి డిపోలో నూతన ఏసి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని, త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకానికి కూడా శ్రీకారం చుడుతున్నట్లు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. బుధవారం నగరంలోని ఆర్టీసి డిపోలో నాలుగు స్టార్ లైన్ ఏసి నూతన బస్సులను ఎమ్మెల్యే దామచర్ల ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు ఈరోజు వరకు 108 కొత్త బస్సులను కొత్తగా కేటాయించడం జరిగిందన్నారు. 22 బస్సులను కొత్తగా ఒంగోలు డిపోకు కేటాయించడం జరిగిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక బస్సు కొన్న పాపాన పోలేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఉచిత ప్రయాణం అతి త్వరలో ప్రవేశ పెట్టడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఆర్టీసి ఆర్ఎం, డిఎంలు, సిబ్బంది ఉన్నారు.

నేడు మాగుంట ఒంగోలుకు రాక

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు నగరానికి రానున్నట్లు కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక రామ్ నగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 7 గంటలకు ఒంగోలులో కొత్తపట్నం బస్సు స్టాండ్ వద్ద నున్న శ్రీ గంగాపార్వతీ సమేత రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవి నవరాత్రుల సందర్భంగా జరుగు పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. 7.30కి ఒంగోలులో గంటాపాలెంలోనున్న శ్రీ పార్వతమ్మవారి దేవస్థానంలో దేవినవ రాత్రుల సందర్భంగా జరుగు పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. 8 గంటల కు ఒంగోలులో బాలాజిరావు పేటలోని శ్రీ పోలేరమ్మతల్లి వారి దేవస్థానంలో దేవి నవరాత్రుల సందర్భంగా జరుగు పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. 8.30 గంట లకు ఒంగోలులో కొత్తపట్నం బస్సు స్టాండ్ రోడ్డులో నున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో దేవి నవరాత్రుల సందర్భంగా జరుగు పూజా కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు.

శ్రీ సరస్వతీదేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మ వారి దేవాలయములో 53వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఏడవ రోజు బుధవారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శ్రీ సరస్వతిదేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను పాలకమండలి చైర్మన్ ఊటుకూరు రామకోటేశ్వరరావు, కార్య నిర్వాహక అధ్యక్షులు చిన్ని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి హనుమంతరావు, కోశాధికారి నేరెళ్ల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోకూరి శ్రీనివాసరావు నేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా ఎమ్మెల్యే ముత్తుముల జన్మదిన వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అన్న క్యాంటిన్‌లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి కేక్ కట్ చేసి అన్న క్యాంటిన్ సిబ్బందికి, నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సరస్వతిదేవిగా పెద్దమ్మతల్లి అలంకరణ

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా 7వ రోజు బుధవారం పెద్దమ్మతల్లి అమ్మవారిని సరస్వతీదేవి అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు గురుచెన్నకేశవ ఆచారి అధ్వర్యంలో ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం హెూ మపూజలు నిర్వహించి మహానైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఉభయ దాతలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రాజగోపాల్‌కు ఘన సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి పంచాయతీ కార్యదర్శిగా ఐదేళ్లు పనిచేసి చిలంకూరు గ్రామానికి బదిలీపై వెళ్తున్న గుత్తి వెంకట రాజగోపాల్‌ను ఘనంగా సన్మానించారు. బుధవారం మండలంలోని వగ్గంపల్లి పంచాయతీ కార్యదర్శి గుత్తి వెంకట రాజగో పాల్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, సచి వాలయ సిబ్బంది గుత్తి వెంకట రాజగోపాలను శాలువా లతో ఘనంగా సత్కరించి మెమోంటోను అం దజేశారు. పొన్నలూరు మండలం నుంచి వగ్గంపల్లి పంచాయతీ కార్యదర్శిగా బదిలీ మీద వచ్చిన ఇండ్ల హరి నారా య ణను సత్కరించారు. గ్రామ విఆర్ఓ బదిలీలో భాగంగా పడమర కట్టకిందపల్లికి వెళ్లిన సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి గుత్తి వెంకట రాజగోపాల్ గ్రామ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో రెక్కల వెంకటేశ్వర రెడ్డి, సచివాలయ సిబ్బంది నరేష్, శ్రీకాంత్, విజయలక్ష్మి, మహాలక్ష్మి, షాజహాన్, శ్రీనాథ్, కిషోర్, శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ముత్తుముల జన్మదిన వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలు గిద్దలూరు పట్టణ గవర్నమెంట్ హాస్పిటల్‌లో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, గిద్దలూరు ఓబీసీ మోర్చా టౌన్ అధ్యక్షుడు కొప్పుల నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, జిల్లా ఒబిసి కార్యవర్గ సభ్యులు వీర చక్రం, జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, సీనియర్ నాయకులు కమలా పాటి చంద్ర మోహన్, యువ నాయకులు కె.కృష్ణ, సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్, సీనియర్ నాయకులు రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, టీడీపీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నేటి మండల సమావేశం నామమాత్రమేనా...?

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశం అయినా నామమాత్రమేనా సభ్యులు అధికారులు హాజరై మండలంలోని గ్రామాల్లో సమస్యలు ప్రస్తావించి పరిష్కా రానికి దృష్టిపెడతారా అని పలువురు చర్చించుకుం టు న్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి కేవలం సభ నిర్వాహణకు అవసరమైన ఎంపి టిసి సభ్యులు రావడం నామమాత్రంగా సర్పంచులు అధికారులు హాజరవడం ప్రజాప్రతినిధుల ప్రశ్నలకు తాత్కాలిక సమాధానం చెప్పడం పరిపాటి. ఈ సమావేశానికైనా ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తిగా పాల్గొని మండలంలో అపరిష్కృతంగా ఉన్న ప్రజాసమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటారని అంతేకాకుండా రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పంచా యితీరాజ్ వ్యవస్థపై ప్రత్యేకదృష్టి పెట్టి అధికంగా నిధులు మంజూరు చేస్తూ గ్రామాలభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మండల సమావేశంలో తగుచర్యలు తీసుకుని ప్రజాసమస్య లు పరిష్కారానికి కృషిచేస్తారని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు చదివినగం చేసుకోవాలని రాయితీతో వచ్చ యంత్రాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరిసపోగు కృపారావు, పరిసపోగు యేసయ్య, అగ్రికల్చర్ అధికారి అర్టికల్చర్ ఏఎంఐపి పాల్గొని రైతులకు ఈ క్రాప్, ఈ కేవైసీ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకు లు గాయం రామిరెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య, పెంచికల రామకృష్ణ, జనసేన పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట్రావు, కొండెపోగు రాబర్ట్, శ్రీనివాసులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా కన్యకా పరమేశ్వరి ఆలయానికి దర్వాజ ప్రతిష్ట

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రామాలయం వీధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా బుధవారం మూలా నక్షత్రం శుభలగ్నమున గర్భాలయం, అంతరాలయముల దర్వాజములను నిలబెట్టు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వేద పండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా భక్తులు ఆలయ స్తంభములు, శిలలు పూజించారు. శ్రీ వాసవీ మాత కీర్తనలతో అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ గౌరవాధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటి అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కొలిపర్తి వెంకటస్వామి, ట్రెజరర్ బచ్చు వెంకట రమేష్, సంయుక్త కార్యదర్శి కోటకొండలు, సంయుక్త ట్రెజరర్ నార్లపాటి మల్లికార్జున రావుల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దశెట్టి వెలుగూరి చంద్రశేఖర్, వాసవి సంఘం కార్య నిర్వ హణ సభ్యులు, వాసవి మహిళా విభాగ భక్తులు పాల్గొన్నారు.

కనిగిరిలో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం

కనిగిరి, మేజర్‌న్యూస్: వెట్టిచాకిరీ నిర్మూలనకు పోలీస్, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్, కార్మిక, ఆరోగ్య శాఖలు, న్యాయ సేవాధికార సంస్థ, బి.బి.ఎ, సార్డ్ సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్, జిఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ సమన్వయంతో కనిగిరి సీఐ షేక్ ఖాజావలి పర్యవేక్షణలో ఆపరేషన్ స్వేచ్ఛ బుధవారం నిర్వహించారు. హెూటల్స్, ఇటుక బట్టీలు, మెకానిక్ షెడ్స్ లో తనిఖీలు చేశారు. బాలకార్మికులు, మానవ అక్రమ రవాణా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. స్వేచ్ఛ, హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా సీఐ ఖాజావలి మాట్లాడుతూ కర్మాగారాల్లో, వ్యాపార కూడళ్లలో వెట్టిచాకిరికీ గురవుతున్న వారిని గుర్తించి వారికి పునరా వాసం కల్పిస్తామని, వెట్టిచాకిరి చేయిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసు కుంటామని చెప్పారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్య ంగా ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బరాయుడు, డాక్టర్ సుబ్బయ్య, సిడిపిఓ సరోజిని, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుమతి, మల్లేశ్వరి, ధనలక్ష్మి, సార్డ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ సలోమి, మండల న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్ట ర్ రమేష్ బాబు, ఐ.సి.డి.ఎస్ కోఆర్డినేటర్ గంధం శామ్యూల్ గెర్షోమ్, జిఎస్ అండ్ జీడికే ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, పురపాలక సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాణాసంచా దుకాణాలకు అనుమతి తప్పని

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో బాణాసంచా దుకాణాలు ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ మధుసూదన్ రావు హెచ్చరించారు. బుధవారం పత్రిక సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలు పాటిస్తూ అనుమ తులు తీసుకొని బాణాసంచా దుకాణా లు ఏర్పాటు చేయాలని ఎస్ఐ కోరారు. 18 సంవత్సరాలు దాటిన వారు మాత్రమే బాణాసంచా విక్రయాలకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. విక్రయదారులు బాణాసంచా ధరల వివరాలు పట్టికలో ప్రదర్శించాలని, తప్పనిసరిగా నో స్మోకింగ్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇసుక, డ్రమ్ముల్లో నీరు, దుకాణానికి దుకాణానికి మధ్య 3మీటర్ల దూరం పాటించాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడి తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.

మాగుంట పార్వతమ్మకి మాజీ ఎంపీపీ బెల్లం నివాళి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మాజీ పార్లమెంటు సభ్యురాలు మాగుంట పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అయితే బుధవారం నెల్లూరులో మాగుంట నివాసంలో పెద్దకర్మ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల మాజీ ఎంపీపీ బెల్లం సత్యనారాయణ పార్వతమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మార్టూరు, మేజర్‌న్యూస్: భాష లేనిది, బంధమున్న సృష్టిలో అతి మధురమైనది జీవితంలో మనిషి మరువలేనిది, స్నేహం ఒక్కటే, అని ఆనాటి తరగతి గదుల్లో తీపి గుర్తులు గుర్తు చేసుకున్నారు. 1987-1988 పదవ తరగతి విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు బుధ వారం కోలలపూడి హైస్కూల్‌లో ఆత్మీ య సమావేశం ఏర్పాటు చేశారు. చదు వుకున్న రోజులు గుర్తు చేసు కుంటూ విద్యార్థులు ఒకరినొకరు పరిచ యం చేసుకొన్నారు. ఆనాటి గురువులు హనుమంతరావు, జగన్మోహన్ మోహ నరావు, సుబ్బమ్మ, వెంకయ్య మాస్టర్ భార్య నర్సమ్మలను సన్మానించారు. గ్రామ సర్పంచ్ ఎం.సతీష్ కుమార్, కండిమల్ల రామకోటేశ్వరవు, పూనురు హైస్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాసరావు తదితరులు సూచనలు చేశారు. ఆనాటి విద్యార్థులు దాసరి శ్రీనివాసరావు, వెంకట్రావు, మల్లిఖార్జున, సాంబశివరావు, హరిబాబు, ప్రభాకర్, సురేష్, మురళి, భులక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ, కైప, గిద్దలూరు సెక్షన్ ఎన్‌హెచ్ 5 రోడ్డు విస్తరణ పనులకు

సమగ్ర నివేదికను సిద్ధం చేయాలి:కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుగ్గ - కైప - గిద్దలూరు సెక్షన్ ఎన్‌హెచ్ 544డి రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్ట్ నివేదికను సమగ్రంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎన్.హెచ్. ఏ.ఐ, ఆర్‌అండ్‌బి, ఆర్.డబ్ల్యూఎస్, వ్యవసాయ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర అధికారులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బుగ్గ - కైప - గిద్దలూరు సెక్షన్ ఎన్‌హెచ్ 544డి రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన ప్రాజెక్ట్ నివేదికపై సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ గురించి వివరిస్తూ ఈ ప్రాజెక్‌కు సంబంధించి ప్రకాశం జిల్లా పరిధిలో 24.028 కి.మీ వుందని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బుగ్గ - కైప - గిద్దలూరు సెక్షన్ ఎన్‌హెచ్ 544డి రోడ్డు విస్తరణ పనుల ప్రాజెక్ట్‌కు సంబంధించి సంబంధిత అధికారులు జాయింట్ పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత నేషనల్ హైవే అథారిటి ఆఫ్ ఇండియా పిడి పద్మ, ఆర్‌అండ్‌బిఎస్‌ఈ దేవానందం, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'

కందుకూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఓగూరు, వెంకటాద్రి పాలెం గ్రామాలలో మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలన్నింటిని ఒకే చోటికి తీసుకొచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అని తెలియజేశారు. పలుకూరు, మహాదేవపురం, మోపాడు (పిఏసిఎస్), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా గ్రామాలలో ఎరువులను జిల్లా మార్క్‌ఫెడ్ వారికి సంబధిత సెక్రెటరీ ఏఏ ఎరువులు ఎంత పరిమాణంలో కావాలో ఇండెంట్ పెట్టుకొని తద్వారా ఎరువులు తెప్పించుకోవాలని తెలియజేశారు, కృషి విజ్ఞాన శాస్త్రవేత్త డా.జె.జ్యోతి, మాచవరం పశు వైద్యాధికారి డాక్టర్ ఈ.చెన్నకేశవలు, కెవికె శాస్త్రవేత్త డా.మయాంక్, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి బి.లక్ష్మి నారాయణ, ప్రకృతి వ్యవసాయ అధికారులు పి.మాధవ, సిహెచ్ రాజా, రెండు గ్రామాల, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శరత్ కుమార్, ఎం.నాగరాజు, రెండు గ్రామాల రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అద్దంకిలో...

సహాయ వ్యవసాయ సంచాలకులు ధనరాజ్. రైతులు పొగాకు సాగు తగ్గించి అపరాలు పంటలు సాగు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కె.ధనరాజ్ సూచించారు. దేనువకొండ మరియు గోపాలపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన ఆరోగ్యం దెబ్బ తింటుందని సాగు తగ్గించాలని, ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం వలన ధరలు కూడా తగ్గవచ్చని దీని ద్వారా రైతులు నష్టపోవడానికి అవకాశం ఉందని తెలిపారు.పొగాకు బదులు ఆరుతడి పంటలైన శనగ,మొక్కజొన్న,మినుము, జొన్న పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉద్యాన అధికారి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, దేనువకొండ గ్రామ సర్పంచ్ తుపాకుల పద్మ, గ్రామ వ్యవసాయ సహాయ కులు శేషయ్య, వీరేష్, రాఘవయ్య, నరసింహారావు, యర్రా చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

పంగులూరులో...

రైతులు పొలంలో పురుగు మందులను ఎక్కువగా వాడకుండా సేంద్రీయ పద్ధతిలో సాగు చేయడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. మండలం లోని తూర్పు కొప్పెరపాడు ,తూర్పు, తక్కెళ్ళపాడు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి మాట్లా డుతూ రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదా యం పొందే విధంగా వ్యవసాయాన్ని సాగుచేయాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది, మార్కెటింగ్ శాఖ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది ఫిలిప్స్, తూర్పు కొప్పెరపాడు సర్పంచి ఎనిక పాటి కళ్యాణి శ్రీనివాసరావు,పచ్చ శ్రీనివాసరావు రైతుల పాల్గొన్నారు.

శ్రీకామాక్షి అమ్మవారికి సరస్వతీదేవి అలంకరణ

సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: విజయదశమి పండుగ సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవరోజు బుధవారం శ్రీకామాక్షి అమ్మవారిని చదువులతల్లి సరస్వతీదేవి అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీకామాక్షి అమ్మవారు చంద్రమౌళీశ్వరస్వామికి పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. తదుపరి ఉభయదాతలచే గణపతి విశేషపూజలు హెూమం నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారు స్వామివార్లను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు భజనలు భక్తిగీతాలతో కనువిందు చేశారు.

పరిసరాలు పరిశుభ్రతపై గ్రామ,వార్డు మెంబర్లకు శిక్షణ

TRAINING PROGRAMME

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రత ఉంచుకుంటే గ్రామాల్లో ఎటువంటి రోగాలు వ్యాపించవు అంటూ ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ వార్డు మెంబర్లకు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఈ శిక్షణలో మాట్లాడుతూ వార్డు మెంబర్లకు ఈ శిక్షణలో గ్రామాలలో వీధులలో వార్డ్ మెంబర్ చేయవలసిన పనులు గ్రామాల అభివృద్ధి చెందాలంటే ముందుగా పరిశీల పరిశుభ్రత పాటించాలని, రోడ్లమీద పసులను కట్టి వేయడం, చెత్తాచెదారాలను రోడ్డు మీద వేయకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వార్డు మెంబర్లకు అవగాహన కల్పించినట్టు ఎంపీడీవో తెలిపారు. తొలత గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి అలంకారంలో వల్లూరమ్మ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు ఏడవ రోజు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీ మహాసరస్వతి దేవి అలంకరణలో అనఘాలక్ష్మి అమ్మవారు

అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోనే గాంధీ బొమ్మ సెంటర్ నందుగల ధన్వంతరి దత్త పాదుకా క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు బుధవారం అనఘాలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ ధన్వంతరీ దత్తాత్రేయ స్వామి వారికి శ్రీ ఉమాసహిత సచ్చిదానందేశ్వరస్వామి వారికి క్షీరాభిషేకం, ప్రాతఃకాల షోడశోపచార పూజ, మాధ్యాహ్నిక షోడశోపచార పూజ, మహానివేదన నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం శ్రీ చక్రసహిత శ్రీ అనఘాలక్ష్మి అమ్మవారికి, ప్రదోషకాలార్చన, షోడశోపచార పూజ, శ్రీలలితా సహస్రనామం, త్రిశతి, దేవి ఖడ్గమాల పారాయణ సామూహిక కుంకుమార్చన,రాత్రి 9 గంటలకు నివేదన, నీరాజన మంత్రపుష్పం, శ్రీ దత్త కాగడ హారతి, ఊయల సేవ, తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. ఉత్సవాలలో ఏడవ రోజు బుధవారం అమ్మవారిని శ్రీ మహా సరస్వతి దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహకులు నాగసూరి హనుమత్ ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భైరవకోనలో దద్దాల పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాలనారాయణ పలువురు నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దద్దాల నాయకులు ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సరస్వతీదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని హెూమపూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ, నాయకులను దేవస్థానం అర్చకులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దద్దాల వెంట ఎంపిటిసిలు బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, నాయకులు బి.వెంకటయ్య, పలువురు ఉన్నారు.

రంగస్థలం నటుడు దారా పెద్ద అంజయ్య కన్నుమూత

మార్టూరు, మేజర్‌న్యూస్: రంగస్థలం నటుడు గాన కోకిల అవార్డు గ్రహీత దారా పెద్ద అంజయ్య బుధవారం తుది శ్వాస విడిచారు. మార్టూరు గ్రామం నేతాజీ కాలనీకి చెందిన దార పెద్ద అంజయ్యకు కాలనీవాసులు కుటుంబ సభ్యులు అశ్రునివాళ్లు అర్పించారు. ఈయన గతంలో బండారు రామారావు డివి సుబ్బారావు, చీమకుర్తి నాగేశ్వరావు వీరుతో కలిసి సత్యహరిచంద్ర నాటకంలో గాన కోకిల అవార్డు గ్రహీత తెచ్చుకున్నారు. నక్షత్ర పాత్ర అవలీలకు ఎన్నో నాటికల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి బాపట్ల జిల్లా పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు నలమల తిరుపతిరావు నివాళులర్పించారు. పోపూరి రాధాకృష్ణ గుంటూరు శంకర్రావు, గుంటూరు హనుమంతరావు, శీను, కత్తి రామ్మోహన్, కాలనీవాసులు నివాళి అర్పించారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

కంభం, మేజర్‌న్యూస్: మండలంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలలను ఘణంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపుకోవడమే కాక కంభం గవర్నమెంట్ హాస్పిటల్లో పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

మంచి మనిషి, సహృదయులు,
పేద ప్రజల ఆశాజ్యోతి, మా పెద్దాయన

శ్రీ దామచర్ల వెంకట కృష్ణారావు గారికి

మా హృదయపూర్వక
జన్మదిన
శుభాకాంక్షలు

పాలపర్తి లక్ష్మీనారాయణ
ఒంగోలు నియోజకవర్గ టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు

పల్లపోతు సురేష్ బాబు

వృద్ధ దంపతులకు ఎంఎంఆర్ ఫౌండేషన్ ఆసరా

నిత్యావసరాలు అందజేసిన ఛైర్మన్ మక్కెన థామస్

ఒంగోలు, మేజర్‌న్యూస్:ఒంగోలు మండల పరిధిలోని వెంగముక్కల పాలెం ఎస్సీ కాలనీలోని ఓ వృద్ధ దంపతులకు ఎంఎంఆర్ ఫౌండేషన్ ఆసరాగా నిలిచింది. శ్రీలేఖ స్టూడియో అజయ్ సూచనతో విషయం తెలుసుకున్న థామస్ వెంటనే స్పందించారు. ఆ కుటుంబ పెద్ద తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో వారి జీవనం అస్థవ్యస్థంగా మారింది. మంచాన పడ్డ భర్తకు బాగోగులు చూసుకుంటూ భార్య ఇంటి వద్దనే ఉంటుంది. వృద్ధాప్యంలో ఉన్న ఆమె పనికి వెళ్లే పరిస్థితి కూడా లేదు. దీంతో ఆర్థిక పరిస్దితి అధ్వానంగా మారడంతో విషయం తెలుసుకున్న ఎంఎంఆర్ ఫౌండేషన్ మేమున్నామంటూ ముందుకు వచ్చింది. బుధవారం వారి నివాసానికి వెళ్లి బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. మీకు ఎలాంటి సహాయం కావాలన్నా సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని సంస్థ ఛైర్మన్ మక్కెన థామస్ వారికి భరోసాను ఇచ్చారు. నిత్యావసరాలు అందుకున్న వృద్ధ దంపతులు థామస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, కోటి, తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: సిఐ

పొదిలి, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సిఐటి వెంకటేశ్వర్లు అన్నారు. చిన్న బస్టాండు కూడలిలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా బుదవారం వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి జరిమానా విధించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కించుకొని వెళ్తున్న వాహన దారులకు జరిమాన వేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ ఐ వి.వేమన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొదిలి వరకు నడిచిన రైలు చూసేందుకు తరలి వెళ్లిన జనం

పొదిలి మేజర్‌న్యూస్: నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా పొదిలిలో పూర్తయిన రైల్వేట్రాక్ లైన్‌పై బుధవారం రైల్వే శాఖ అధికారులు ఓ రైలును నడిపి ట్రయల్ రన్ నిర్వహించారు. ఇటీవల దర్శిలో పూర్తయిన ఇదే రైల్వే లైన్లో కూడా ట్రయల్ రన్ చేపట్టారు. ఈ రైల్వే లైన్ మార్గం కోసం ప్రస్తుతం కనిగిరి ప్రాంతంలో రైల్వే ట్రాక్ నిర్మాణం చేస్తున్నారు. కొత్తగా పొదిలికి రైలు రావడంతో చూసేందుకు ట్రాక్ పైకి యువకులు పెద్దలు తరలి వెళ్లారు. ఇది నడికుడి, పిడుగురాళ్ల , శావల్యాపురం, వినుకొండ, దర్శి గుండ్లకమ్మ, పొదిలి, కనిగిరి, పామూరు, వింజమూరు, ఆత్మకూరు మీదుగా గూడూరు-రేణిగుంట సెక్షన్ వద్ద వెంకటగిరిని కలుపుతుంది. త్వరలో ఈ మార్గం లో రైలు నడిపేందుకు ట్రయిల్ రన్ వేస్తున్నట్లు రైల్వే శాఖ అధికారులు తెలిపారు.

వికలాంగుని పట్ల దాతృత్వం చాటుకున్న"వరికూటి".

-కృత్రిమ కాలు ఏర్పాటుకు సన్నాహాలు

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండలం యలవర్రు గ్రామానికి చెందిన బెజ్జం పాల్ కుమారుడు బెజ్జం విజయకుమార్(42)6నెలల క్రితం ప్రమాదంలో కుడి కాలుని పోగొట్టుకున్నారు.ఒక్క కాలుతో మంచాన ఉన్న కొడుకు అవస్థ చూడలేక బుధవారం స్థానిక వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబుకు విషయం తెలియపరచటంతో, చిన్న వయసులో కాలు పోగొట్టుకున్న విజయకుమార్‌ని చూసి చలించిపోయిన అశోకబాబు వెంటనే తన సోదరుడు'అమ్మ కంటి వైద్యశాల'వ్యవస్థాపకులు డాక్టర్ అమృతపాణి సలహా మేర కృత్రిమ కాలును అమర్చేందుకు,డాక్టర్ల తో మాట్లాడి కృత్రిమ కాలు ఏర్పాటు చేసే విధంగా మాట్లాడారు. బాధితుడి ఖర్చుల నిమిత్తం రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏటువంటి సహాయక చర్యలు కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చి బాధితునికి ధైర్యం చెప్పారు.

100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని పూర్తి చేయాలి:కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: 100రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులతో సమావేశమై వందరోజుల ప్రణాళికల లక్ష్యాల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించేందుకు వారం వారం లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ పురోగతి జీరోగా ఉండకూడదని, వంద శాతం లక్ష్యాన్ని సాధించేలా సంబంధింత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో చూపిన పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. అలాగే హౌసింగ్ శాఖ అధికారులు గృహ నిర్మాణాల పురోగతిపై దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వేంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాస రావు, మత్స్య శాఖ జేడి చంద్రశేఖర్, పశు సంవర్ధక శాఖ జేడి డా. బేబి రాణి, డిఆర్డిఏ పిడి వసుంధర, మెప్మ పిడి రవి కుమార్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పిడి మాధురి, ఎపిఎంఐపి పిడి రమణ, డిపిఓ వెంకట నాయుడు, డిటీసి సుశీల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సురేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్.ఈ దేవానందం తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తాను చాటాలి:ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోల్ పోలీస్ డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ నందు పోలీసు జూడో క్లస్టర్‌లోని తైక్వాండో, కరాటే, పెంచాక్ సిలాట్ గేమ్స్ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఇన్ డోర్ హాల్‌ను బుధవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రారంభించారు. ఈ క్యాంప్ నందు వివిధ జిల్లాల నుంచి పోలీసు క్రీడాకారులు శిక్షణ తీసుకుంటున్నారు. శిక్షణ నిమిత్తం కావలిసిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అస్సాంలో జరిగిన 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ -2024 జాతీయస్థాయి పోటీల్లో ఏపీ పోలీస్ శాఖ నుండి ప్రాతినిథ్యం వహించి తొమ్మిది పతాకలు సాధించటం గొప్ప విషయమని వారిని అభినందించారు. అనంతరం డిటిసి చుట్టూ వున్న పరిసర ప్రాంతాలను, అక్కడ మౌలిక వసతులను, సౌకర్యాలను, క్లాస్ రూమ్స్, పరేడ్ గ్రౌండ్‌ను ఇతర అధికారులతో కలసి పరిశీలించారు. సిబ్బంది వివరాలు, వారి విధి నిర్వహణ, పనితీరు గురించి ఎస్పీకి వివరించారు. ఇప్పటి వరకు ఎంత మంది శిక్షణ తీసుకున్నది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో అదనపు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, శిక్షణా కేంద్రం పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, స్టేట్ స్పోర్ట్స్ ఆఫీసర్ రేణుకా అభిరాం రెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్ మరియు సిబ్బంది ఉన్నారు.

విద్యాప్రదాయని సరస్వతి దేవిగా పూజలు అందుకున్న దుర్గమ్మ

పంగులూరు, మేజర్ న్యూస్: దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఏడవ రోజు బుధవారం అమ్మవారు విద్యాప్రదాయని సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన పంగులూరు లోని భీమలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి సరస్వతి దేవి గా పూజలు నిర్వహించారు. సప్తమి మూలా నక్షత్రం విశేషమైనటువంటి అమ్మవారిని సరస్వతీదేవిగా భావించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు .దానిలో భాగంగా వీఎమ్ఆర్ సేవా సంస్థ వారి సహాయంతో బాలబాలికులకు పూజ జరిపిన పుస్తకము పెన్ను అందరికీఉచితముగా అందజేసినారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొన్నారు .పంచాయతీ కార్యాలయం వద్ద దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దుర్గ అమ్మవారిని సరస్వతి దేవిగా పూజలు చేస్తూ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని నవరాత్రుల్లో భాగంగా పలు రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. చిలుకూరి ప్రసాద్ నాయుడు గోపిరాణి దంపతులు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నిత్యం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించడం కోసం అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

రేణింగవరం త్రిశక్తి పీఠం ఆలయ ధర్మకర్తగా అచ్చిరెడ్డి

పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని రేణింగవరం గ్రామంలో వేంచేసి ఉన్న త్రిశక్తి పీఠం ఆలయ ధర్మకర్తల మండలి ని గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ ధర్మకర్తగా ఇరిగల అచ్చిరెడ్డి, కార్యదర్శిగా అంబటి చెన్నప్ప రెడ్డి, ట్రెజరర్ గా శీలం ప్రసాదరెడ్డి, కార్యవర్గ సభ్యులు గా శివరాత్రి వెంకటస్వామి, కూనం సుబ్బారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులు బోరెడ్డి ఓబుల్ రెడ్డి తెలిపారు. ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఆలయమును మరింతగా అభివృద్ధి పరుస్తామని ఓబుల్ రెడ్డి తెలిపారు. రేణింగవరంలోని త్రిశక్తి పీఠంలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారి మూలవిరాట్ ను విద్యాప్రదాయని సరస్వతి అవతారంలో అలంకరించారు. విశేషమైన పూజా ద్రవ్యాలతో , పుష్పాలతో సరస్వతి దేవిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు.

సమిష్టి కృషితో పంచాయతీలను అభివృద్ధి చేసుకుందాం

- ఎంపిడిఓ మస్తాన్‌వలి -

కొమరోలు, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీ పరిధిలోని అందరూ ప్రజాప్రతినిధులు ప్రజలు పునఃశ్చరణ, అవగాహన ద్వారా సమిష్టిగా కృషిచేసి పంచాయతీల అభివృద్ధి చేసుకుందామని ఎంపీడీవో ఎస్‌డి మస్తాన్వలి బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్ల శిక్షణా ముగింపు కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌జిఎస్‌ఏ రిప్రెషన్ శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పరిధిలోని ఉప సర్పంచ్లు మరియు వార్డు మెంబర్లకు నిధుల సమీకరణ, నిధుల వినియోగం, పారిశుద్ధ్యం, గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకోవడానికి, ఆదర్శంగా ఉండటానికి ఏ రకమైన చర్యలు చేపట్టాలి తదితర అంశాలపై ప్రభుత్వం ఎనిమిది, తొమ్మిది తేదీలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తలపెట్టినందున, అందులో భాగంగానే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అలాగే పంచాయతీలు అభివృద్ధి చెందాలంటే సర్పంచి, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, ఇతర ప్రజాప్రతినిధులు అందరూ కలిసి శిక్షణ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న అంశాలను తిరిగి పునఃశ్చరణ చేయడం, అవగాహన చేసుకొని, సమిష్టిగా కృషి చేయాలని, అలాగే అభివృద్ధి చేసుకోవడానికి, పంచాయతీని ఆదర్శంగా తయారు చేసుకోవడానికి అందరూ భాగస్వాములుగా వ్యవహరించి, ముందుకు నడిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాల ద్వారా విధివిధానాలను తెలుసుకొని, అవగాహన పెంపొందించుకొని గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు మెంబర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ద్రావిడ దేశం కృష్ణారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశంభవన్లో కలెక్టర్ తమీమ్అన్సారియా, జాయింట్ కలెక్టర్ కోనంగి గోపాలకృష్ణను జై శ్రీకృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఇటీవల పొన్నలూరు మండలం ముళ్ళమూరి వారి పాలెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మైథిలి పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన అండర్ -19 పుట్ బాల్ పోటీల్లో పాల్గొని గత నెల 29వ తేదీన తిరిగి ఇంటికి బయలుదేరి మార్గమధ్యంలో అనుమానస్పద మృతి చెందిన నేపథ్యంలో ఈ సంఘటనపై మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారితో విచారణ జరిపించి క్రీడాకారుల తరలింపు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోనందువల్ల ప్రకాశంజిల్లా స్కూల్‌గేమ్స్ సెక్రెటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వ్యాయామ ఉపాధ్యాయుడు, ఔట్ సోర్సింగ్ వ్యాయామ ఉపాధ్యాయుడు మొత్తం నలుగురిని సస్పెండ్ చేయటానికి ఉత్తర్వులు ఇచ్చిన ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని ద్రావిడ దేశం కృష్ణారావు కలిసి ప్రకాశం జిల్లా బడుగు బలహీన వర్గాల ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో తెలుగు యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోన గురవయ్య యాదవ్, కాటమరాజు ప్రొటెక్షన్ ఫౌండేషన్ అధ్యక్షులు మాల్లెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

ముత్తుముల పుట్టినరోజున కంప చెట్లు తొలగింపు

Happy Birthday
Ashok Reddy

రాచర్ల, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని వినూత్నంగా రాచర్ల మండలం జనసేన నాయకు లు రాచర్ల నుండి అన్నంపల్లె వెళ్ళు మార్గంలో పెట్రోల్ బంకుల వద్ద టర్నింగ్ దగ్గర ప్రమాదకరంగా ఉన్న చెలచెట్లను డోజర్ సహాయంతో తొలగించారు. అలానే రాచ ర్ల నుండి గిద్దలూరు వెళ్ళు మార్గంలో శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద టర్నింగ్ దగ్గర ప్రమాదకరంగా ఉన్న కంపచెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం జనసేన నాయకులు నాయుడు, తిరు మలశెట్టి వెంకట్రావు, అలిశెట్టి వెంకటేశ్వర్లు, దేశబోయిన అశోక్, వేశపోగు చిన్న, షేక్ సలీం, రవితేజ, లంక జనా ర్ధన్, బాల కోటేశ్వరరావు, శేఖర్, నవీన్, జనసేన పాల్గొన్నారు.

ఘనంగా ముత్తుముల జన్మదిన వేడుకలు

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బేస్తవారిపేట జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజక వర్గం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి జన్మదిన వేడుకలను ఘనంగా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కె.బాలరంగయ్య, మండల అధ్యక్షులు ముంతల మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు దుమ్మని చెన్నయ్య, సంకుల వెంకటేశ్వర్లు, భూపాల్, బాలేశ్వర్, నారాయణ, నాగేంద్ర, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌లు,వార్డు మెంబర్లకు శిక్షణ

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ హాలులో బుధవారం మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ దా వూరి వెంకట లలిత కుమారి మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధులు, ఇంటి పన్నులు,కుళాయి పనులు ఏ విధంగా ఖర్చు చేయాలి,ఏ పనికి ఎంత ఎంత కేటాయించాలి,తీర్మానాల ద్వారా ఏ ఏ పనులకు బిల్లులుగా ఖర్చు పెట్టాలి తదితర అంశాలపై శిక్షణ నిర్వహించడం ద్వారా పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుపుకోవాలని ఆమె తెలియజేశారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ వి రమణ,ఆయా గ్రామాల్లోని ఉప సర్పంచ్ లు,వార్డు మెంబర్లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి అవతారంలో శ్రీ వాసవి మాత

వేటపాలెం, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి జన్మ నక్షత్రం 'మూలా నక్షత్రం'కు ఈ నవరాత్రులల్లో విశేష ప్రాధాన్యత ఉన్నది. ఏడో రోజున అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శ నమిచ్చారు, వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య విద్యార్థినీ విద్యార్థుల చేత సరస్వతి దేవి పూజను దేవస్థానం అర్చకులు రావూరి వెంకట కృష్ణ బాబు అత్యంత భక్తి శ్రద్ధతో సరస్వతీ దేవి పూజ కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం అధ్యక్షులు ప్రత్తి ముత్తుకుమరన్, ఉపాధ్యక్షులు పొన్నూరి రమేష్ కుమార్, కార్యదర్శి శ్రీరామ్ గోవర్ధన్ రావు, కోశాధికారి ఆకుల ప్రసాదరావు, వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు చుండూరి గాయత్రి, సహ అధ్యక్షురాలు ప్రత్తి పేరంటాల అమ్మడు, ఉపాధ్యక్షురాలు పొన్నూరి విజయలక్ష్మి, కార్యదర్శి అమరా సునీత, కోశాధికారి పోలిశెట్టి నాగలక్ష్మి వంశీ ప్రియ, విరూపాక్ష యువజన సంఘం అధ్యక్షులు ప్రత్తి పార్థసారథి, కార్యదర్శి ఆత్మూరి హరికృష్ణ (సుధీర్), కోశాధికారి గొల్లపూడి వినోద్ కుమార్, వైశ్య సంఘం గౌరవాధ్యక్షులు కోడూరి రామకృష్ణ, అధ్యక్షులు పద్మనాభుని వెంకట లక్ష్మీనారాయణ రావు, కార్యదర్శి చుండూరి శ్రీనివాసరావు, కోశాధికారి బాపనపల్లి రూపేశ్వర రావు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

గిరిజనులు ప్రత్యేక ఆధార్ సెంటర్ వినియోగించుకోవాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: ఎస్టీలు ప్రత్యేక ఆధార్ సెంటర్లను వినియోగించుకోవాలని మార్టూరు మండల తహసీల్దార్ టీ.ప్రశాంతి పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్న నేపథ్యంలో గిరిజనులందరూ ఆధార్ సెంటర్‌లలో మీ కుటుంబంలోని పిల్లలతో సహా ఆధార్ కార్డులు ఉండాలని అన్నారు. తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులవు తారని అన్నారు. అనంతరం ఎన్డీఏ కూటమి బాపట్ల జిల్లా పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు నలమాల తిరుప తిరావు ఇచ్చిన వినతి పత్రం మేరకు తహసిల్దార్ వారు తెలి యజేశారు. ఈ సందర్భంగా నలమాల తిరుపతిరావు మాట్లా డుతూ ఎస్టీల ఆవాస ప్రాంతాలలో అధికారులు వీధి విద్యు త్ దీపాలు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, ఇంటి స్థలాలు లేని ప్రతి వ్యక్తికి స్థలం చూపించాలని, ప్రతి గ్రామంలో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు దాటితే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందడానికి ప్రభుత్వం అవ కాశం కల్పించిందని తక్షణమే దరఖాస్తులు చేయించాల న్నారు. ఎస్టీకుల ధ్రువీకరణ పత్రాల జారీ చేయాలని మం డల తహసిల్దార్ వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు.

వ్యవసాయం, ఉద్యాన పంటల రైతులకు శిక్షణ

VY RAFTAAR - 2024-25
15.879204
e: 78.993815
: 335.72±3 m

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వై.చెర్లోపల్లి, చిలక చర్లగూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ, జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఆర్కే వివై, ఆర్.ఏ.ఎఫ్.ఏ.ఏ.ఆర్ పథకం 2024, 2025 క్రింద రైతు సేవ కేంద్రం పరిధిలో రైతులకు వ్యవసాయం, ఉద్యాన పంటలలో రైతులకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్, వ్యవసాయ శాఖ ద్వారా అమలు జరుగుతున్న పథకాలు, ఈ పంట ప్రాముఖ్యతను గురించి వివరించారు. డి.ఆర్.సి వ్యవసాయ అధికారిణి వి.వి శేషమ్మ మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు సాంకేతిక సమాచారంపై అవగాహన కలిగించుకొని వ్యవసాయము చేయడము ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవలసినదిగా తెలియజేశారు. కంది.మిరప. పొగాకు పంటలలో చేపట్టవలసిన మేలైన యజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. సిఎల్ఎల్ఎఫ్, ఎన్.పి.ఎస్.ఎస్.యాప్‌ను గురించి వివరించారు. అనంతరం వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి శిక్షణ, కరదీపికను రైతులకు పంపించేశారు.ఈ కార్యక్రమంలో వి.ఎస్.ఏ సాధక బాబు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

పామూరు, మేజర్‌న్యూస్: సేంద్రియ వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలని వ్యవసాయ అధికారిణి కె.రాధ అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధ వారం పామూరు మండలంలోని కోడిగుంపల, బొట్లగూడూరు గ్రామాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఏవో రాధ మాట్లాడుతూ మెట్ట ప్రాంతాలలో సాగు చేసిన కంది పంటకు కుళ్ళు తెగుళ్లు సోకుతుందని నివా రణకు ఎక్సాకొన జోల్ పిచికారి చేయాలన్నారు. నిమ్మ తోట లలో తెల్లనల్లి, ఎర్రనల్లి వ్యాప్తి ఉందని నివారణకు వేప నూనె, హిమడిక్లోపిడ్ ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఉద్యానవన శాఖ అధికారిణి కుసుమ, హరికృష్ణ, కోటపాటి రాజా, కొల్లా కృష్ణయ్య, చంద్రబాబు, చుంచు మాల్యాద్రి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పల్లికోనలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామం నందలి గౌడ పాలెం రామమందిరంవద్ద దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ప్రత్యేక పందిళ్లు ఏర్పాటుచేసి,అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు జరుపు తున్నారు.దసరా ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు అయిన బుధవారం శ్రీ సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని మల్లోలు వేణుగోపాల్-మంజుల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు దంపతులచే ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమాలను గౌడ సంఘ పెద్దలు,యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పర్యవేక్షించారు.

ఎస్సైని కలిసిన ఎంపీపీ విజయ దంపతులు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబును బుధవారం ఎంపీపీ బుడంగుంట విజయ, నాగేశ్వరరావు దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

చౌకిదారు పోస్ట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల మల్లికార్జున పురం నందు గల ఏపీ మోడల్ స్కూల్ వసతి గృహం నందు చౌకిదారు పోస్టనకు అర్హత గల మహిళా అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు కమిషనర్ ఆఫ్ సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ వారి ప్రకటన మేరకు మండల విద్యాశాఖాధికారి బి.మస్తాన్ నాయక్ తెలియజేశారు. పూర్తి వివరాలకు మండల విద్యా అధికారి పి.దోర్నాల వారి కార్యాలయం నందు సంప్రదించాలన్నారు.

షేక్ పీరావలికి అన్నా నివాళి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: పట్టణంలోని షేక్ పీరావలి మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో అన్నా రాంబాబుతో పాటు ఆయన అనుచరులు ఉన్నారు.

శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మున్సిపల్ ఛైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని సుదూర ప్రాంతాలు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు కనిగి రి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డు సూరపాపిరెడ్డి కాలనీలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి విషసర్పాలుతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత మున్సిపల్ అధికా రులతో మాట్లాడి త్వరితగతిన పిచ్చి మొక్కలను జేసీబి ద్వా రా తొలగించాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలోని సు దూర ప్రాంతాలను దశలవారీగా అభివృద్ధి చేయుటకు ప్రత్యే క చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయిబ్ రసూల్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పార్వతమ్మకి బీజేపీ నాయకులు ఘన నివాళి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట సుబ్బరామరెడ్డి సతీమణి మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాగుంట పార్వతమ్మ నెల్లూరు జిల్లాలోని సరస్వతి నగర్ మాగుంట నివాసం వద్ద బుధవారం జరిగిన దినకర్మ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొని మాగుంట పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి తమ సంతాప ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జరుగుమల్లి ఎంపీపీ బెల్లం.సత్యం,మాజీ జెడ్పిటిసి రంగ సాయి, మాజీ ఎంపీపీ ఎ.కుమార్ స్వామి, బిజెపి నాయకులు దుంపా. కోటిరెడ్డి, చెన్నకేశవులు, రమణయ్యలు ఉన్నారు.

మైనార్టీ నాయకుడు అహ్మద్‌ని పరామర్శించిన కదిరి పార్ధసారధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీ నాయకులు రుసుం అహ్మద్ ఇటీవల మోటారు బైకు రోడ్డుప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి బుధవారం కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి కోవిలంపాడు గ్రామంలోని అహ్మద్ ఇంటికివెళ్లి పరామర్శించి ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కదిరిపార్ధసారధి వెంట సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి, కెబిఆర్ విద్యాసంస్థల అడ్వైజర్ రామస్వామి, నాయకులు గోను చంద్రశేఖరరెడ్డి, యం.వి.నారాయణరెడ్డి, యన్.నారాయణ, జి.నరేష్, పలువురు స్థానికులు ఉన్నారు.

అబ్దుల్ ఫరూక్‌కి అన్నా ఘన నివాళి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ 3వ వార్డ్ పరిధిలోని డ్రైవర్స్ కాలని నందు షేక్ అబ్దుల్ ఫరూక్ మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

క్విస్‌లో ముందస్తు దసరా వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ విద్యా సంస్థలు ఈనెల 8, 9 తేదీల్లో తమ కళాశాల క్యాంపస్‌లో దసరా వేడుకలను జరుపుకున్నాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల సముదాయంలో సంప్రదాయ సంస్కృతిని సమన్వయపరచడం కోసం ఏర్పాటు చేయబడింది. దసరా థీమ్ చుట్టూ రూపొందించిన అనేక కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి, అందులో దుర్గా మాత విగ్రహాల తయారీ, పెయింటింగ్, డ్రాయింగ్, మేహందీ కళ, ఖజానా హంట్, పాపం గీతాలు, నాట్యాలు ఉన్నాయి. సుమారు 300 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకను డా. ఎన్. సూర్య కుల్యాన్ చక్రవర్తి, చైర్మన్, డా. వై.వీ.హనుమంతరావు, క్యూఐఎస్‌సీఈటీ ప్రిన్సిపల్, డా.కిషోర్ బాబు, క్యూఐఎస్‌సీపీ ప్రిన్సిపల్ ఉల్లాసభరితమైన వేడుక దసరా సంబంధిత సంప్రదాయాలను ప్రదర్శించడమే కాకుండా, విద్యార్థుల మధ్య సమాజాన్ని ఏర్పరచడానికి కూడా తోడ్పడిందన్నారు.

సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు

మార్టూరు, మేజర్‌న్యూస్: మండలంలోనే నాగరాజుపల్లి గ్రామంలో దసరా శరన్నవ రాత్రులలో భాగంగా మంగళవారం శ్రీగంగా పార్వతీ సమేత నాగలింగేశ్వర స్వామి ఆల యంలో మహా సరస్వతి దేవి అవతారంలో అమ్మ వారు ప్రత్యేక అలంకరణతో భక్తులను ఆకట్టుకు న్నారు. భక్తులు పెద్ద ఎత్తు న స్వామి వారిని దర్శి ంచు కున్నారు. అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

మేమింతే మారం....

- ప్రభుత్వాలు మారిన అధికారుల్లో మార్పు లేదు
- మండల గ్రామ సచివాలయ వ్యవస్థ సిబ్బంది పనితీరు
- 11 శాఖలకు ముగ్గురు, మిగతా వాళ్ళు జంప్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు మారిన అధికారులలో మార్పు లేదు అందుకు నిదర్శనం ఈ మండల సచివాలయ సిబ్బంది సమయ పరిపాలన పనితీరు ఉదయం 10:30కు వచ్చి బయోమెట్రిక్ వేసి మళ్లీ రెండున్నరకి బయోమెట్రిక్ వేసి ఆ తర్వాత ఐదు గంటలకి బయోమెట్రిక్ వేసి విధులు చేపట్టాలి. అయితే సచివాలయంలో 11 శాఖలు గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది అయితే ప్రభుత్వాలు మారిన అధికారుల్లో మార్పు ఇంకా రాలేకపోవడం నిదర్శనం. అయితే ఈ మండలంలో 15 సచివాలయాలు ఉన్నాయి. అయితే ఈ సచివాలయంలో సిబ్బంది పనితీరు అలా వచ్చి ఇలా వెళ్ళిపోతున్నారు అడిగే వారు లేరు పర్యవేక్షణ లోపం కొంతమంది బయోమెట్రిక్ వేసేసి వెళ్లిపోతున్నారు బుధవారం చిలుకూరు పాడు గ్రామ సచివాలయంలో 11 శాఖలకుగాను ఐదు శాఖలు మాత్రమే కార్యాలయంలో ఉన్నారు నర్సింగోలు సచివాలయంలో డిజిటల్ ఆపరేటర్. వెల్ఫేల్ అసిస్టెంట్ మహిళా పోలీస్ మాత్రమే ఉన్నారు. మిగిలిన వాళ్ళు వచ్చారు వెళ్లారు గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటికీ గ్రామాల్లో ప్రజలకు నమ్మకం లేకుండా పోయింది అని మండల ప్రజలు అంటున్నారు. ప్రజలు మండల కార్యాలయం చుట్టూ తిరగలేకుండా ఆయా గ్రామాల్లో సచివాల వ్యవస్థ ఏర్పాటు చేస్తే ప్రజలకు సమస్యలు అక్కడే పరిష్కారం అయ్యేందుకు గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారు అయితే అప్పటి నుంచి ఇప్పటిదాకా వస్తున్నారు వెళ్తున్నారు అంతే తప్ప ప్రభుత్వం కేటాయించిన సమయం వరకు సచివాలయం సిబ్బంది ఉండటం లేదని పలు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి మండల స్థాయి అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటికీ మండల స్థాయి అధికారులు తనిఖీలు మాత్రం తూతూ మంత్రంగా చేపడుతున్నట్టు దీని నిదర్శనం. కొత్తగా వచ్చిన మండల స్థాయి అధికారులు ఎక్కడైనా ఈ మండలంలో ఉన్న 15 సచివాల కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సిబ్బంది కేటాయించిన సమయం వరకు విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవోను ఎంవి రమణమూర్తిని వివరణ కోరగా నేను కొత్తగా వచ్చాను నాకు తెలియదు, ఇకపై సచివాలయ వ్యవస్థపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అరికట్టేందుకు చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో వివరణ ఇచ్చారు.

అమ్మవారి ఆలయంలో బాల సరస్వతీ పూజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని త్రిపురాంతక పుణ్యక్షేత్రంలోని ఉభయ దేవాలయాలలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు భాగంగా స్వామి అమ్మవార్లకు అంగరంగ వైభవంగా విశేష పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతక క్షేత్రంలోని శ్రీ పార్వతీ త్రిపురాంబా సమేత త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి ఉభయ దేవాలయాలలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు కనులు పండుగ జరుగుచున్నాయి. మహోత్సవాల్లో భాగంగా దేవాలయాలలోని అమ్మవార్లను సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి వేద పండితుల మంత్రంలతో మంగళ వాయిద్యాలు నడుమ విశేష పూజలను చేసిన అనంతరం అమ్మవారి ఆలయ సన్నిధిలోని మూల నక్షత్రం పార్వతి దేవి అమ్మవారికి విశేష పూజలను నిర్వహించి చిన్నారులతో అక్షర అభ్యాసాన్ని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తజనులు పెద్ద సంఖ్యలు తరలి వచ్చి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆలయ కార్యనిర్వాహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శాస్త్రి, ప్రసాద్ శర్మలు తెలిపారు.

సరస్వతీదేవిగా త్రిముఖదుర్గాంబకు పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో విజయదశమి పండుగ సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏడవ రోజు బుధవారం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారికి కాలభైరవేశ్వరస్వామి,నగరేశ్వరస్వామివార్లకు పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అన ంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని సరస్వతిదేవి అలం కరణ చేసి దేవస్థానం అర్చకులు కె.వెంకటనరసయ్య, పి.రామ్మూర్తి శర్మ, సుధాకరశర్మల అధ్వర్యంలో అర్చక బృందం వివిధ హోమపూజలు నిర్వహించి అనంతరం నైవేద్యం సమర్పించారు.ఈపూజా కార్యక్రమంలో పలువురు ఉభయ దాతలు, అర్చక బృందం, భక్తులు పాల్గొని అమ్మవారు స్వామివార్లను దర్శించుకుని పూజలు చేసి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా దేవస్థానం ఇఓ వంశీ కృష్ణారెడ్డి సూచనలతో సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

మిత్ర పురుగులను రక్షిద్దాం

దొనకొండ, మేజర్‌న్యూస్: రైతు సోదరులు మిత్ర పురుగులని సంరక్షించి శత్రు పురుగులని మాత్రమే నాశనం చెయ్యాలని మండల వ్యవసాధికారి లక్ష్మి నారాయణ రైతులకి సూచించారు. మండలం లోని గంగదేవిపల్లి, పెద్దన్నపాలెం, ఎర్రబాలెం, బాదపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి ప్రత్తి, కంది పంట పొలాల్ని సందర్శించారు. ప్రత్తి పంటలో అల్లిక రెక్కల పురుగు గ్రుడ్లని తల్లి పురుగులని రైతులకి ప్రత్యక్షంగా చూపించి తగు సలహాలు, సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మార్కెట్ యార్డ్ నుండి వెంకట స్వామి గ్రామ వ్యవసాయ సహాయకులు అరుణ దేవి, వీణా కుమారి, ప్రణీత, పశు వైద్య సహాయకుడు, రైతులు పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతి అలంకారంలో ఈశ్వరి దేవి

దొనకొండ, మేజర్‌న్యూస్: ఆనంద ఆశ్రమంలో దేవి శరన్నవరాత్రుల భాగంగా ఏడవ రోజుఈశ్వరి మహాదేవి జ్ఞాన సరస్వతిగా భక్తులకు దర్శనమిచ్చారు. గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామికి పంచామృత అభిషేకాలు అమ్మ వారి అష్టోత్తర శతనామావళి కుంకు మార్చనలు ధూపదీప నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. వచ్చిన భక్తు లకు పూజారి మణి బాబు శర్మ తీర్థ ప్రసాదాలు అందజేయగా ఉభయ దాతలు పెద్దన్నపాలెం గ్రామ వాస్తవ్యులు సింగిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి సుబ్బమ్మ దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

సరస్వతి దేవి అవతారంలో వాసవి మాత

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పెద్ద బజారులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రుల్లో బుధవారం మూల నక్షత్రం కావడంతో భక్తులకు వాసవి అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు బాలయ్య స్వామి, రాజా స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు, మూల మంత్ర హోమం నిర్వహించారు. ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహ, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మూలా నక్షత్రం సందర్భంగా బాల బాలికలచే సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు నూతనంగా చేయించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రజిత సింహ వాహన కవచాన్ని వెంకటనారాయణ బజార్‌లో ఉన్న రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి జై వాసవి నినాదాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు చేర్చారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణం పటించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ-క్రాప్ నమోదును ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న తనిఖీ

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద కొత్తపల్లి గ్రామంలో ఖరీఫ్‌లో సాగు చేసినటువంటి పంటలను వ్యవసాయ శాఖ ద్వారా ఈ క్రాప్ నమోదు చేయడం జరిగింది. దీనిలో భాగంగా సూపర్ చెక్ తనిఖీ నిమిత్తం ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న తనిఖీ చేయటం జరిగింది. గ్రామంలో ఖరీఫ్లో సాగుచేసినటువంటి పంటలను ఈ క్రాప్ సక్రమంగా చేశారా లేదా ఒక పంటకు బదులు వేరే పంటను నమోదు చేయటం జరిగిందా లేదా రైతులకు తెలియకుండా ఈక్రాప్ చేస్తున్నారా లేదా అనేది పరిశీలించటం కోసం పెద్దకొత్తపల్లి గ్రామాన్ని ఆర్డీవో సందర్శించారు. గ్రామంలో సాగుచేసినటువంటి సర్వే నెంబర్ 297/4లో నల్లూరి వెంకట్రావు పొలమును, సర్వేనెంబర్ 298/11లో పోలవరపు శ్రీరాం బ్రహ్మంగారు సాగుచేసినట్టు పొలాన్ని, సర్వే నెంబర్ 113 /1 లో నల్లూరి శ్రీనివాసరావు సాగు చేసినటువంటి పొలమును సూపర్ చెక్‌లో భాగంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సుజన్ కుమార్, ఆర్ఐ రమణయ్య, వీఆర్వో ఆరిఫా, సర్వేయర్ ఎబినేజర్, వ్యవసాయ విస్తరణ అధికారి పి.శేషయ్య, పెద్దకొత్తపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.